



"మేడమ్ షాట్ రెడీ!" అని లైట్ బాయ్ పిలిచేసరికి "అసిస్టెంట్ డైరెక్టర్ ఏమయ్యాడు?" అని నేను కోపంతో అరిచేసరికి పాపం ఆ లైట్ బాయ్ వెళ్ళిపోయాడు.

కాసేపటికి అసిస్టెంట్ డైరెక్టర్ రావడం నేనా షాట్ చేయడం జరిగిపోయింది.

నాకు విలేఖర్ల సమావేశం అంటే పరమ చిరాకు. నా దృష్టిలో టైం వేస్ట్. కాని ఆ సాయంత్రం ప్రెస్ పిలుపుకు వెళ్ళడం తప్పింది కాదు నాకు. తెచ్చిపెట్టుకున్న నవ్వుతో వారి ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానం చెప్పాను. రాత్రి తొమ్మిదయ్యేసరికి ఇంటికి చేరాను. గబగబా డిన్నర్ ముగించాను. ఓ గ్లాసుడు పాలు, రెండు చపాతీలు, అన్నం, ఓ పప్పు కూర. ఇదీ నా డిన్నర్. దీన్ని డిన్నర్‌గా భావించాలి. లేకపోతే ఒళ్ళు వచ్చేస్తుందనే భయం.

రేపటి షూటింగ్ గురించి ఆలోచిస్తూ అలసటగా ఉండటంతో వెంటనే నిద్రలోకి జారిపోయాను.

* * *

"మేడమ్, మేడమ్ లేవండి. నేనొచ్చి చాలా సేపయ్యింది. కారు పంపించారు" అంటూ తలుపుకు ఉన్న గొళ్ళెం చప్పుడు చేస్తూ ఎవరో బయట పిలిచేసరికి ఉలిక్కిపడి లేచాను.

కుక్కి మంచం లోంచి లేచి వెళ్ళి తలుపు తీసేసరికి ఎదురుగా కారు డ్రైవర్ నిలబడి వున్నాడు. అతని ముఖంలో చిరాకు స్పష్టంగా తెలుస్తూనే వుంది.

"ఆ వస్తున్నా బాబూ! ఒక్క నిమిషంలో రెడీ అవుతాను" అంటూ వడివడిగా అడుగులేసుకుంటూ పెరట్లోకి వెళ్ళాను. చూరు తలకు తగిలింది. అలవాటున్నదే, కాని కంగారులో గమనించలేదు.

ఒంటి మీద నాలుగు చెంబులు దిమ్మరించుకుని లోనికి వచ్చి అద్దం ముందు నిలబడ్డాను. చెంపల దగ్గర, నుదిటిపైన వెంట్రుకలు కొద్ది కొద్దిగా నెరిసాయి.మంచం క్రింద ఉన్న పాత ట్రంకుపెట్టెలోని పట్టు చీర తీయడానికి వంగాను. కళ్ళు తిరిగినట్లు అనిపించింది. కొంచెం సేపు అలాగే చతికిలబడ్డాను.రాత్రి భోం చేయలేదు. దానివల్లే ఈ నీరసం. భోంచేస్తే వళ్ళు వచ్చేస్తుందని కాదు. భోజనం దొరక్క.

పెట్టె తీసి దాన్లోని పట్టు చీర ఒకటి తీసి కట్టుకున్నాను. ఉన్నవాటిలో కొంచెం బాగున్నది అదే. నేను చేసిన ఆఖరి సినిమాలో కట్టుకున్న చీర అది. పాపం ఆ నిర్మాత నన్నే ఉంచేసుకోమన్నాడు.

మూర్తిగాడు అన్నీ పట్టుకుపోయినా శీలం కాపాడుకోవడానికి చీరలు మాత్రం ఉంచేసి వెళ్ళిపోయాడు.

"నువ్వు నాకు ఇన్నాళ్ళు ఇచ్చిన సుఖానికి కృతజ్ఞతగా వీటిని నీకు ఉంచేస్తున్నాను" అంటూ వెళ్ళిపోతూ అన్నమూర్తి మాటలు కలలోనైనా మరువలేను.

"మేడమ్ అయ్యిందా? మినిష్టర్‌గారొచ్చే టైమయ్యింది. మీరు త్వరగా బయల్దేరాలి" అంటూ కొంచెం కటువుగానే పిల్చాడు డ్రైవర్.

"జస్ట్ ఒన్ మినిట్" అలవాటుగా అనేశాను. చాలా కాలం అయ్యింది అలా ఇంగ్లీషులో అని. గిల్టీగా అనిపించింది. కొంచెం సిగ్గు అనిపించింది కూడా.

నేను బయటకు వచ్చి తలుపుకు తాళం వేస్తుంటే "ఆ గుడిసెలో ఏం బంగారం ఉందని? పెద్ద తాళం ఒకటి!" అంటూ డ్రైవర్

## గోమూత్రం వైద్యానికి ఎలాగ సహాయపడగలదు?

అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వం ఇచ్చిన పేటెంటు 6410059 భారతీయులకి ఆశ్చర్యం కలిగించవచ్చు.

కొందరు భారతీయ శాస్త్రజ్ఞులు కలిసి గోమూత్రం మీద పరిశోధనలు జరిపారు.

వారి పరిశోధనల ఫలితంగా గోమూత్రానికి ఔషధాల శక్తిని పెంచగలిగిన గుణం ఉన్నది.

ప్రాణుల కణాలలో వివిధ సూక్ష్మక్రిములలో కొన్ని పొరలు ఉంటాయి. ఇవి ఒక రకం గోడల లాగ పని చేస్తాయి. ఔషధాలు వీటి ద్వారా అంత తేలికగా ఒక వయిపునుంచి అవతలివయిపుకి వెళ్లలేవు. కాని గోమూత్రం యొక్క ప్రయోగం ద్వారా ఔషధాలు ఈ గోడల వంటి పొరలని మరింత వేగంగా దాటి వెళ్లగలవు.

గోమూత్రాన్ని 40-50 డిగ్రీలు సెల్సియస్‌కి వేడిచేసి, ఆవిరిగా మారి తిరిగి ద్రవరూపం దాల్చిన పదార్థాన్ని హెక్సేన్, బ్యూటేన్ అన్న ద్రావకాల ద్వారా పరిశుద్ధి చేస్తే ఒక పసుపు రంగు ద్రవపదార్థం వస్తుంది.

ఈ పదార్థమే ఔషధాల శక్తిని పెంపొందించ గలదన్నమాట.

ఇందులో (ఇంగ్లీషులో)"గ్లయికోసయిడ్" గా వర్ణించబడే పదార్థం ఉంటుందని ఊహించబడుతోంది.

ఈ పదార్థాన్ని వాడటం ద్వారా కాన్సర్, క్షయకి వాడే మందుల శక్తి 2 నుంచి 20 రెట్ల దాకా పెరుగుతుందిట. దీని వాడకం ద్వారా మోతాదులు బాగా తగ్గి కాలం, ధనం- వీటిని రెండిటినీ బాగా ఆదా చెయ్యటానికి వీలు ఉంటుందిట.

("కెమిస్ట్రీ ఎండ్ ఇండస్ట్రీ" పత్రికలోని వార్త ఆధారంగా.) ❋

గొణుక్కోవడం లీలగా వినిపించింది.

నటించడం అలవాటైన నాకు విన్పించనట్లే వున్నాను. నా రాకను చూసి డ్రైవర్ కారు డోర్ తీసి పట్టుకుని నిల్చున్నాడు. నేను కారెక్కుతూ అతని వంక ఓసారి చూశాను. వెంటనే చూడలేదు. చూద్దామా? వద్దా? అని తర్కించుకుంటూ చూశాను.

అతని మనసులోని భావాల్ని నేను ముఖంలో గమనించక పోయినా ఈ పరిస్థితిలో నీకు ఇంత గౌరవం అవసరమా? అని ఖచ్చితంగా అనుకుంటాడని నా నమ్మకం. అతని ముఖంలోకి నేను సూటీగా చూడలేకపోవడానికి ఇదీ ఒక కారణమే.

కారు వేగంగా పోతోంది. వెనక సీట్లో కూర్చున్న నేను యథాలాపంగా కాలు మీద కాలు వేసుకున్నాను. అంతలోనే షాక్ కొట్టినట్టు వెంటనే తీసేశాను. అటు ఇటు చూశాను.

రాత్రి నాకు వచ్చిన కలను తలచుకునేసరికి నవ్వొచ్చింది. నిత్యం అదే ధ్యాస మీద ఉండటం వల్ల కాబోలు. అలాంటి కలే వచ్చింది.

నిజానికి నా జీవితం కూడా ఓ కలలాగానే ఇప్పటి వరకూ సాగిపోయింది.

అమ్మా, నాన్న మనసుపడి మరీ నన్ను సినిమా హీరోయిన్ చేయించారు. మొదట్లో ఇష్టం లేకపోయినా అమ్మానాన్న గురించి తప్పింది కాదు. తీరా నేను కాస్త లైమ్‌లైట్‌లోకి వచ్చేసరికి వాళ్ళు స్వర్గస్తులైపోయారు. తోడబుట్టిన వాళ్ళెవరూ లేకపోయేసరికి ఒంటరినైన నన్ను కెమెరామెన్ జయరాజ్ చేరదీశాడు ప్రియురాలిగా. అప్పటికే పెళ్ళైన జయరాజ్‌తో స్నేహం చేయడం పెద్దగా తప్పనిపించలేదు నాకు. అలాంటి స్టోరీ గల సినిమాలు నేను ఒకటి రెండు చేయడం వల్ల ఆ క్యారెక్టర్ ప్రభావం నా మీద పడి వుండవచ్చు.

కాని ఆ సినిమాల ముగింపు సామరస్యంగా జరిగినా, జయరాజ్‌తో నా స్నేహం ముగింపు చాలా దుర్భరంగా జరిగింది.

జయరాజ్ మామగారు ఇండస్ట్రీలో పెద్ద ఫైనాన్షియర్. దాంతో నా బ్రతుకు రోడ్డున పడింది. నేనొక్కదాన్నే అయితే పర్వాలేదు. నాతో పాటుగా నా గర్భంలోని నలుసుకూడా రోడ్డున పడేసరికి ఇండస్ట్రీ నాకు హీరోయిన్ ఛాన్సుల బదులుగా కేరెక్టర్ ఆర్టిస్టుగా ఛాన్సులిచ్చింది. బ్రతుకుజీవుడా అనుకుంటూ ఓ రెండు సంవత్సరాలు చేసేసరికి మూర్తి పరిచయమయ్యాడు.

ఓ పెద్ద డైరెక్టర్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న మూర్తి నా జాలి కథ విని నన్ను పెళ్ళి చేసుకుంటానన్నాడు. ఓ సినిమాలో హీరోయిన్‌గా చేసి తర్వాత సినిమాలో అక్కగా చేసిన సినిమా కేరెక్టర్స్‌లాగానే నా జీవితం కూడా తయారయ్యింది.

అనిరుద్ పుట్టి నాలుగేళ్ళయింది. మూర్తి సంపాదన తగ్గిపోయింది. వాళ్ళ డైరెక్టర్ సినిమాలు ఫ్లాపులు అవడంతో అతనికే దిక్కులేదు. దానికి తోడు టీ.వీ మీడియా వల్ల సినిమాల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. మొనాటనీ పేరుతో నాకు కూడా అవకాశాలు తగ్గాయి. లగ్జరీలకు అలవాటు పడ్డ మూర్తి నా సంపాదనపై ఆధారపడి బతుకుతున్నాడు.

చాలాకాలం ఓపిక పట్టిన నేను ఓ రోజు మూర్తితో గొడవ పడ్డాను. చాలా ఘర్షణ జరిగింది. చివరకు మూర్తికే విజయం లభించింది. నన్ను చితక్కొట్టి నా చేత బలవంతంగా కొన్ని పత్రాలపైన సంతకం చేయించుకున్నాడు. మరుక్షణం నా చీరలన్నీ ఓ పెట్టెలో పెట్టి కృతజ్ఞతలు చెప్పి పీక మీద చెయ్యి వేసి మరీ నన్ను బయటకు గెంటేశాడు. ఒక చేతిలో పెట్టె, మరొక చేతిలో అనిరుద్ చెయ్యి. రోడ్డు మధ్యలో నిలబడి ఉన్నాం.

అనిరుద్‌ను తీసుకుని తిరగని కంపెనీ, ఆఫీసు లేదు. కలవని నిర్మాత లేడు. అందరూ ఒకేసారి వెలివేసినట్లుగా తయారయ్యింది నా బ్రతుకు. ఆ రోజు నుంచి పాచి పన్లు చేసుకుంటూ ఓ పూరి గుడిసెలో ఉంటూ బ్రతుకు వెళ్ళబెట్టాను. అనిరుద్ కూడా పెరిగి పెద్దవాడయ్యాడు. డిగ్రీ చదివి ఉద్యోగం సంపాదించుకున్నాడు. తోడుగా భార్యను కూడా సంపాదించుకున్నాడు. తెలిసి సంతోషించాను. చెప్పాను కదా నాది సినిమా జీవితం అని. మరుక్షణంలో అతని దుర్బుద్ది తెలిసింది. నెక్స్ట్ రీల్లో వాడు పెళ్ళాంతో వెళ్ళిపోవడంతో అంతులేని కథలో జయప్రదలా నేను యథావిధిగా ఇళ్ళల్లో పన్లు చేసుకుంటూ బ్రతుకుసాగదీస్తున్నాను.

ఈ తరుణంలో తోకచుక్కలా ఓ రోజు సినిమాటోగ్రఫీ మంత్రిగారి పి.ఏ. వచ్చి నాకు సన్మానం చేస్తారని చెప్పేసరికి చాలా ఆనందం వేసింది..

'మహానటి జయకు స్వాగతం' అంటూ డోర్ తీసి ఓ వ్యక్తి పూలబొకెను నా చేతిలో పెట్టేసరికి ఈ లోకంలో వచ్చాను. అభిమానులైతే కేరింతలు, కేకలు. నాలాంటి ఆర్టిస్టులకు అవే కేరింటలు, కేకులు. కడుపు నిండిపోయింది నాకు. వాళ్ళ మధ్య నుంచి నెమ్మదిగా ఓ గదిలోకి తీసుకెళ్ళాడు నాతో పాటుగా వచ్చిన డ్రైవర్. ఆ గది ఎ.సి కావడంతో నాకు దాహం తీరినట్టయింది. ఫ్రంట్‌లైన్ హీరోలు, హీరోయిన్స్ కూర్చుని ఉన్నారు. అంతా కొత్తవారు. నాకు తెల్సున్నవారు చాలా కొద్దిమంది ఉన్నారు. నిర్మాతలు, దర్శకులు కూడా కొంతమంది ఉన్నారు. వాళ్ళంతా నాతో సినిమాలు తీసి గడించిన వారే. నేనే చొరవ తీసుకుని నవ్వినా ఎవరూ పెద్దగా స్పందించలేదు.

ఓ మూలగా ఉన్న ఫైబర్ ఛైర్ మీద కూర్చున్నాను. ఎవ్వరూ దగ్గరకు రాలేదు. హీరోలైతే సెల్యులార్ ఫోన్లతోను, హీరోయిన్స్ అయితే ప్రక్కనున్న హీరోయిన్ చూసి మూతి తిప్పుకుంటూనూ కూర్చున్నారు.

చాలాసేపటికి ఓ అమ్మాయి కూల్‌డ్రింక్ తీసుకువచ్చి ఇచ్చింది. చాలా కాలమయ్యింది త్రాగి. రాత్రి నుంచి భోజనం లేదు.ఉదయం కూడా టీ తాగక పోవడంతో కళ్ళు బైర్లు

## 'పోలాప్రగడ' కన్నుమూత



ప్రముఖ రచయిత పోలాప్రగడ సత్యనారాయణమూర్తి ఆగస్టు 30వ తేదీన ముంబయిలో మృతి చెందారు. ఎన్నో కథలు, నవలలు, వ్యాసాలు రాసిన ఆయన, అనేక అవార్డులను అందుకున్నారు. 73 సంవత్సరాల సత్యనారాయణకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. ఆయన రచనల్లో దీపశిఖ, కవిసార్వభౌమ, కౌసల్యలు బాగా ప్రఖ్యాతి పొందాయి. 'తల్లిదండ్రులు' అనే కథకు ఆయన నంది అవార్డును అందుకున్నారు. తన కుమారుని చూడడం కోసం ముంబయి వెళ్ళి, అక్కడే కన్నుమూశారు.

కమ్ముతున్నాయి. అయినా అలవాటుగా ఏమీ లేనట్లు నటిస్తున్నాను. తీరా నేను కూల్ డ్రింక్ నోట్లో పెట్టుకోబోయేసరికి ఆ అమ్మాయే "మేడమ్...మేడమ్...సారీ స్ట్రా తేవడం మరచిపోయా, ఒక్క నిమిషం" అంటూ రివ్వున వెళ్ళిపోయింది.

అంధుని చేతిలోని అందంగా మారింది నా పరిస్థితి.

అలా వెళ్ళిన అమ్మాయి అరగంటక్కాని తిరిగి రాలేదు. ఆ అమ్మాయి రాకుండా తాగేద్దామంటే లోకువ అయిపోతాం. స్ట్రా వేసుకుని తాగడానికి నోటి దగ్గర పెట్టుకున్నాను. అంతే!

బయట ఒకటే కలకలం. "మంత్రి గార్కి జిందాబాద్, జిందాబాద్" అంటూ ఒకటే అరుపులు.

దాంతో గదిలోని అందరూ లేచి బయటకు వెళ్ళడం ప్రారంభించారు. అంతలో ఇద్దరు అందమైన యువతులు వచ్చి నా ప్రమేయం లేకుండానే నా చేతిలోని కూల్‌డ్రింక్ తీసుకుని పక్కనబెట్టి నవ్వుతూ "రండి మేడమ్" అంటూ బయటకు తీసుకెళ్ళారు.

ఏం చేయాలో తోచక సినిమా నవ్వు నవ్వి వాళ్ళని అనుసరించాను. పావు గంటకు సభ ప్రారంభమయ్యింది.

నాకు కేటాయించిన సీట్లో కూర్చున్నాను. రాజదర్బారు కుర్చీ అది. మంత్రిగారి ప్రక్కనే నా కుర్చీ.

"బాగున్నారా? ఆరోగ్యం ఎలా ఉంటోంది?" అంటూ మంత్రిగారు, నన్ను ప్రశ్నించేసరికి పోయిన ప్రాణం లేచొచ్చినట్టయ్యింది. నా ఆర్థిక పరిస్థితి గురించి వివరిద్దామనుకున్నాను.

నా మాటల్ని వారిస్తూ "సార్! సినిమా స్టార్స్ అసోసియేషన్ సెక్రటరీ ప్రసంగిస్తున్నారు. కొంచెం వినండి" అని మంత్రిగారి పి.ఎ. చెవిలో చెప్పేసరికి మంత్రిగారు తల అటుగా తిప్పారు.

పాల పొంగు మీద నీళ్ళు చిలకరించినట్టయింది.

చాలా బాధేసింది నాకు. ప్రసంగాలు అవుతున్నాయి. నాకు నీరసం మరీ ఎక్కువైంది. ఏం చేయాలో తోచక ఆడియన్స్ వైపు చూశాను. నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను.

అనిరుద్. ముందు వరుసలో కూర్చుని వున్నాడు. తప్పు చేసిన వానిలా నా వైపు చూడలేకపోతున్నాడు. మాతృహృదయం ఉవ్వెత్తున కెరటంలా ఎగిసిపడింది.

హీరోలు, హీరోయిన్స్, నిర్మాతలు, దర్శకులు తదితర పెద్దలు మాట్లాడుతున్నారు. వారి ప్రసంగాలు వింటున్న నాకు పూర్వం ఎన్నో సినిమాల్లో నటిస్తే కాని నటన అబ్బేదికాదు. ఇప్పుడు ఒక్క సినిమాతోనే జీవిస్తున్నారని అనిపించింది. అప్పుడు నటనే జీవితం కాదు. ఇప్పుడు జీవితమే ఓ నటన. నేటి సమాజంలో అది ఒక భాగంగా మారిపోయింది.

ఆఖర్న మంత్రిగారు లేచి ప్రసంగించారు. నా నటన గురించి కేవలం ఉపోద్ఘాతంలోనే ప్రసంగించారు. మిగతాదంతా తమ ప్రభుత్వం గురించి డబ్బా వాయించడంతో సరిపోయింది. కళ ఈ విధంగా ఉపయోగపడుతున్నందుకు గర్వించాలో, విచారించాలో తెలియలేదు నాకు.

తర్వాత సన్మాన కార్యక్రమం. ఎన్ని దండలు, ఎన్ని శాలువాలు. ఎందరెందరో పాద-నమస్కారాలు చేశారు. ఇవన్నీ నటనలే. ఎప్పుడొచ్చాడో తెలియదు. అనిరుద్ వచ్చి నాప్రక్కగా నిల్చున్నాడు. నా చేతిలోని గిఫ్ట్, మెడలోని దండలు, శాలువాలు తీసుకుని నిల్చుని వున్నాడు. ఆశ్చర్యమేసింది నాకు.

నాకు మాత్రం చాలా దాహంగా వుంది. సముద్రం పక్కన వున్న వానికి మంచి నీళ్ళు కరువయినట్లు ఈ శాలువాలు, దండలు నా దాహార్తిని తీర్చలేవుగా.

సన్మాన కార్యక్రమం అయిన తర్వాత కృతజ్ఞతలు చెప్పడానికి మైక్ దగ్గరకు వెళ్ళాను. తడారిపోతున్న గొంతుతోనాలుగు ముక్కలు చెప్పాను. ఈ లోపుగానే అనిరుద్ మంత్రిగారిని పరిచయం చేసుకోవడం, ఏదో అడగడం, ఆయన చేస్తానని ప్రామిస్ చేయడం నేను ఓరకంట గమనించకపోలేదు.

నా ప్రసంగం అయ్యాక వందన సమర్పణ అయ్యింది. అందరూ ఒక్కొక్కరుగా వెళ్ళిపోతున్నారు. మర్యాదతో నా దగ్గరకు వచ్చి చెప్పి వెళ్తున్నారు. అందరూ వెళ్ళిపోయాక నా కళ్ళు అనిరుద్ కోసం గాలించాయి. లేడు వెళ్ళిపోయాడు. కుక్క తోక స్వభావం అతనిది. ఆశ్చర్యం ఏమిటంటే అనిరుద్ వెళ్ళిపోతూ నాకొచ్చిన బహుమతులు, శాలువాలు ఎత్తుకుపోయాడు.

నన్ను ఇంటి దగ్గర దింపడానికి కారు ఉందేమోనన్న ఉద్దేశ్యంతో బయటకు వచ్చాను. ఏమీ లేదు. కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి. నాలుక పిడచకట్టుకుపోతోంది. నిలబడలేక పోతున్నాను. ఎండ నడినెత్తికి వచ్చింది. అలాగే. కూలబడిపోయాను.

* * *

మహానటి జయ చనిపోయింది. కళామతల్లి ఓ ముద్దు బిడ్డను పోగొట్టుకుంది. ఆ సందర్భంలో టీ.వీ.ఛానల్స్‌వారు ఆమె నటించిన సినిమాలు విడవకుండా వారం రోజులు వేశారు. త్రాగడానికి గుక్కెడు నీళ్ళు లేకుండా చనిపోయిన నటి జయ కాంస్య విగ్రహాన్ని ఓ చెరువు మధ్యలో ప్రతిష్ఠించి దానికి ఆమె పేరు పెట్టారు.

---

### "ఉపద్రవాలే!..."

ఎన్నో కుట్రలు మరెన్నో కుతంత్రాలు  
కష్టించి సృష్టించిన కాల్క్యులేటర్ల మొదలు కంప్యూటర్లు  
దీన్నే మనం 'అభివృద్ధి - విశ్వశాంతి' అని అనేస్తున్నామ్...  
నిజానికది పగలు ఆకలి దప్పుల కలమటించి, దిక్కుతోచక  
రాత్రిళ్ళు నడిరోడ్డున విశ్రమిస్తోంది...  
అసలిప్పటి వరకూ సాధించిందంతా, ఎవరికి వారు  
తమ పెళ్ళాం, పిల్లలకు కరువులో కూడా కూడు బెట్టడానికే...  
ఎవరైతే, ఈ భూమ్మీద పుట్టిన ప్రతి ఒక్కరి చేతి వేళ్ళూ  
పూటపూటలా వారివారి నోళ్ళల్లోకి జొప్పించ బడటానికి  
సూత్రం కనిపెడతారో.. అదే అసలయిన 'అభివృద్ధి-విశ్వశాంతి'  
అప్పటి వరకూ యివన్నీ ఉపద్రవాలే...!

\- ఆద్నారాయణేశ్వర్